తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్తం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

14 ఆగస్టు 2025

సంపుటి : 360

సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




**తరంగాలు**

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

14 మార్చి 2025

సంపుటి : 360

సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna






## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

- మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం
- మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు

**ఇస్లామాబాద్,**

సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. -మిగతా 2 లో

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

**న్యూఢిల్లీ,**

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా -మిగతా 2 లో





# నా ప్రాణానికి ప్రమాదం..

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!

**న్యూఢిల్లీ,**

వీర్ సావర్కర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తరపు న్యాయవాది పుణేలో ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని పిటిషన్‌లో న్యాయవాది మిలింద్ పవార్ పేర్కొన్నారు. బీజేపీ నేత -మిగతా 2 లో

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

- రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు
- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న

**హైదరాబాద్,**

తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు



రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, -మిగతా 2 లో

## తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

- కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ
- తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన




**న్యూఢిల్లీ,**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం -మిగతా 2 లో



## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు..

### నెటిజన్ల విమర్శలు

**న్యూఢిల్లీ,**


వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ , కర్నల్ సోఫియా ఖురేషీ వీళ్లు గుర్తున్నారా..? పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారతీయ సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని దేశం దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు ఈ మహిళా అధికారులు ఓ టీవీ షోలో కనిపించనున్నారు.బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా -మిగతా 2 లో

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

- అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి
- కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం

**హైదరాబాద్,**

తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం -మిగతా 2 లో






## కాళేశ్వరం జలాశయాలు నింపండి

- వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

**సిద్దిపేట,**

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు -మిగతా 2 లో

## టారిఫ్‌ల టెన్షన్ వేళ..

- వచ్చేనెల ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ..!



**న్యూఢిల్లీ,**

భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా అధిక టారిఫ్‌ల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల యూఎస్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల -మిగతా 2 లో

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవి

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్,**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ -మిగతా 2 లో



తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి తరువాయి)

నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

(మొదటి తరువాయి)

మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## నా ప్రాణానికి ప్రమాదం..

(మొదటి తరువాయి)

ఆర్ఎన్ బిట్టు రాహుల్ గాంధీ 'ఉగ్రవాది' అని సంబోధించారు. మరో బీజేపీ నేత తర్వింద్ మార్వా సైతం బహిరంగంగానే బెదిరింపులకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు.రాహుల్ గాంధీ సరిగ్గా నడుచుకోవాలని.. లేకపోతే ఆయనకు అమ్మమ్మకు పట్టిన గతేపడుతుందని హెచ్చరించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సాత్కకి సావర్కర్, గాడ్సే కుటుంబాలతో ఉన్న సంబంధాన్ని సైతం ప్రస్తావించారు. ఫిర్యాదుదారుడి వంశపారంపర్యత, ప్రస్తుత రాజకీయ వాతావరణంతో ముడిపడి ఉన్న హింసాత్మక, రాజ్యాంగ వ్యతిరేక ధోరణులను దృష్టిలో ఉంచుకుని, వినాయక్ సావర్కర్ భావజాలాన్ని విశ్వసించే వ్యక్తుల వల్ల రాహుల్ గాంధీకి హాని జరుగవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావరించారు. మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలని కోరారు. కేసు వివరాల్లోకి వెళితే.. 2023 మార్చిలో రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన ప్రసంగం సావర్కర్‌ని అవమానించేలా ఉందంటూ సాత్యకి సావర్కర్ 2025 జనవరిలో పుణే కోర్టులో పరువు నష్టం కేసును వేశారు. సావర్కర్‌తో పాటు మరికొందరు కలిసి ఓ ముస్లిం వ్యక్తిని కొట్టడం ఆనందంగా భావించారని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారంటూ సాత్యకి ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్ గౌవవానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. సావర్కర్ తన రచనల్లో అలాంటివేమీ పేర్కొనలేదన్నారు. ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌ను దోషిగా నిర్ధారించాలని.. 377 సీఆర్పీసీ కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కేసును కోర్టు సెప్టెంబర్ 10న విచారించనున్నది.

## తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

(మొదటి తరువాయి)

ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

(మొదటి తరువాయి)

మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి తరువాయి)



డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## టారిఫ్‌ల టెన్షన్ వేళ..

(మొదటి తరువాయి)



మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలువురు విదేశీ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ రిలీజ్ చేసింది. ఆ లిస్ట్‌లో భారత ప్రధాని మోదీ పేరు ఉంది. దీంతో ఆయన యూఎస్ పర్యటనకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు.

## కాళేశ్వరం జలాశయాలు నింపండి



(మొదటి తరువాయి)

ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత ముమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి తరువాయి)

భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు..

(మొదటి తరువాయి)

వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి ప్రత్యేక ఎపిసోడ్‌కు మహిళా అధికారులను ఆహ్వానించారు. ఈ షోలో వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీతోపాటూ కమాండర్ ప్రేరణ డియోస్థలీ కూడా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమ అనుభవాలను బిగ్‌బీతో వారు పంచుకున్నారు. పూర్తి ఎపిసోడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న టెలికాస్ట్ కానుంది. అయితే, మహిళా ఆఫీసర్లు ఈ షోకు రావడంపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. పీఆర్ కోసం సాయుధ దళాలను ఉపయోగించుకుంటున్నారంటూ మండిపడుతున్నారు.పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. ఇక ల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు. కమాండర్ ప్రేరణ డియోస్థలీ.. గతేడాది భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండ్ బాధ్యతలు స్వీకరించారు. ఆ బాధ్యతలు చేపట్టిన మొదటి మహిళా అధికారిణిగా నిలిచారు.

# బృంగి ఆనంద్ కుమార్ ను విమర్శించే స్థాయి కల్వకుర్తి బీజేపీ నాయకులకు లేదు కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు.



**కల్వకుర్తి.ఆగస్టు13. తరంగాలు ప్రతినిధి.** కల్వకుర్తి బిజెపి పార్టీ నాయకులు కొంతమంది పనిగట్టుకుని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పైన విమర్శలు చేశారు.దీనిని ఖండిస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకులు ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మాట్లాడిన వ్యక్తులకు లేదని బిజెపి పార్టీ నాయకులు చావు బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకున్న వారిపైన మీరు మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు.కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థిని చెప్పుకోవడం,డబ్బులు ఉన్నాయనే అహంకారం తో ప్రజలను డబ్బుతోకొనయాలని తను చైర్మన్ అయిపోవాలని కనీసం కౌన్సిలర్ గా కూడాపోటీలోలేనివ్యక్తి24గంటలుకల్వకుర్తిప్రజలకుఅందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి పనులు వస్తున్న ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి అతనికి ఉందా అని ఒక్కసారి గుండెపై చేయి వేసుకొని తనకు తాను చూసుకోవాలని వచ్చే ఎన్నికల్లో కనీసం బిజెపి పార్టీ నుండి సీటు కూడా వస్తుందో రాదో తెలియని వ్యక్తి గుర్రాల రాంభూపాల్ రెడ్డి. బృంగి ఆనంద్ కుమార్ పై మాట్లాడే అర్హత అసలు నీకుందా అని విమర్శించారు. ఇంకా బిజెపి నాయకులు కల్వకుర్తి మున్సిపాలిటీ నుండి వచ్చే ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడంజరిగిందని, మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించిన విషయం లో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి,పుస్తకాల రాహుల్,వెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు,చిన్న, రవి,చిత్తారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేష్మ, రెహానా, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుంధర్ రెడ్డి,సోఫి,ఆరిఫ్,దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు కల్వకుర్తి ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలి





**ఆగస్టు 13 తరంగాలు ప్రతినిధి** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా పోచమ్మ బోనాల ఆశీస్సులు కల్వకుర్తి ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి, నల్లవారి పల్లి వంశీ ,అల్లుడు కృష్ణ, కేశవులు, వాహేద్, ఖాదర్, గుండియా నాయక్,యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం..

**-100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ**



**-మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13, తరంగాలు:** ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వర కు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీభారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమ అనంతరం మండల మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం ‘హర్ ఘర్ తిరంగా’ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన వలన యువతకు విద్యార్థులకు దేశంపై భక్తి భావన కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూకులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ‘హర్ ఘర్ తిరంగా’



కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు.స్వాతంత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘననీయమైన అభివఅద్ధిని సాధించిందని ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి,జిల్లాకార్యదర్శి రామడుగు వెంకటాచారి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి ,బోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు గాంధీ వెంకట్ రెడ్డి లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖాసిం మల్యాలరాములు ,మండల నాయకులు ఎలబొయిన, కర్ణాకర్ , ,చేలగోల వెంకటేష్ , జాతోత్ రమేష్, ,సింగంశెట్టి మధుకర్, బనోత్ సంపత్ , వెంకటగిరి వెంకన్న, కంచు సురేందర్, జుజ్జూరు వీరభద్ర చారి, జాటోత్ గణేష్, ఇండ్ల వెంకన్న, తడిశెట్టి కరుణాకర్, గుంజ శ్రీనివాస్ రావు,బెజ్జం సురేష్, పల్సర్ రవీందర్ గౌడ్, బొల్లోజు వీరన్న చారి, కొడకండ్ల సంపత్ రెడ్డి,ఉపేందర్,డిగ్రీ, జూనియర్ కళాశాలలవిద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠాపన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 13,(తరంగాలు):** మండలం కునూరు గ్రామంలో నిర్వహిస్తున్న పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమ్మవారి కృపా కటాక్షాలు గ్రామస్తులందరిపై ఉండాలని వేడుకున్నారు. గ్రామంలో పోచమ్మ అమ్మవారిని ప్రతిష్టించుకున్న సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతీ అభినదనలు తెలిపారు. త్వరలోనే ఈజీఎస్ నిధుల నుండి పోచమ్మ గుడికి రోడ్డు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోపాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ జీవితం యువతకు ఆదర్శం



**నర్సంపేట ఆగస్టు 12 తరంగాలు:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు ఆదర్శమని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అన్నారు. బిజెపి పార్టీ పిలుపులో భాగంగా బుధవారం పరిశుభ్రత డ్రైవ్ లో భాగంగా పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుద్ధి చేశారు అనంతరం సందీప్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం వారి ప్రాణాన్ని సైతం త్యాగం చేశారని సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడారు ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు హార్గర్ తెలంగాణలో భాగంగా ప్రతి ఒక్కరూ వారి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు దేశం పట్ల ప్రతి ఒక్క పౌరునికి దేశభక్తి గౌరవం ఉండాలని దేశం పట్ల అంకితభావంతో పనిచేయాలని ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటిపై ఆవిష్కరణ చేసే విసులుబాటు చట్టాన్ని ప్రవేశపెట్టిన అవకాశం కల్పించిన ప్రధానమంత్రి మోడీదే అన్నారు. అతి చిన్న వయసులోనే దేశం కోసం ఓరి కొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ రాజు గురు సుబ్బదేవులను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేం చారిట్రబుల్ ట్రస్టు ద్వారా డప్పులు టీషర్టు పంపిణీ...

**ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్...**



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13,తరంగాలు:** బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి ఎస్సీ కాలనీలో వేం చారిట్రబుల్ ట్రస్టు సహకారంతో డప్పులు టిషర్టుల ను పంపిణీ చేసిన ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్ .ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,లింగాల సుమన్, కొండ పాపారావు,నర్ర అశోక్,కోసాని శ్రీధర్,అజీత్ రెడ్డి,శంకర్ లింగం, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొండేటి దీపక్, మహిపాల్ రెడ్డి,కాశబోయిన సంపత్, లింగాల ఐలయ్య,లింగాల కొమరయ్య, వెంకటయ్య, నర్సయ్య,రవీందర్బాబు,సూరయ్య,రవి,కొమరయ్య, చిన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ కార్యక్రమం



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13, తరంగాలు:** బుధవారం కేసముద్రం మండలంలో మహమ్మద్ పట్నం గ్రామంలో నక్క కవిత భర్త శ్రీరామ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా వారి ఇంటికి ముగ్గుపోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల వెంకటమల్లు బద్దుల తిరుపతి తొగరి తిరుపతి కాసోజు యాదగిరి పోలు శ్రీనివాస్ మందుల ముత్తయ్య మందుల వీరస్వామి ఏశబోయిన వెంకన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిలువేరు లింగయ్య మాజీ ఎంపీటీసీ ముంజాల శ్రీనివాస్, గుండెపురి వెంకన్న, తొగరి నవీన్ దేశ బోయిన అనిల్ ఏశబోయిన సంపత్ కాసోజు విజయ్ నాగేల్లి రాజు మాంకాళి వెంకన్న మందుల అమర్నాథ్ అధికారులు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గారు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఏ సమయంలో అయినా క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం





-భారీ వర్షాల దృశ్య అధికారులు క్షేత స్థాయిలో అందుబాటులో ఉండాలి
-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
-అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు..
-భారీ వర్షాల పట్ల పోలీసులు ప్రమత్తంగా ఉండాలి
-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి ,ఆగస్ట్ 13 తరంగాలు:** ఏ సమయంలో అయినా క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం ఉంటుందని,భారీ వర్షాల దృశ్య అధికారులు క్షేత స్థాయిలో అందుబాటులో ఉండాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాకు వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్ష సూచన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్తు, వ్యవసాయ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 గంటల పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా ప్రజలు బయటికి రాకుండా ఇంటిపట్టునే ఉండేలా గ్రామాలు, మున్సిపాలిటీలో టాం టాం వేయించాలి ఆదేశించారు. ఏ సమయంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూము నంబర్ కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. రానున్న 3 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల సూచన మేరకు మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాజ్ వే లపై ప్రజలు ప్రయాణం చేయకుండా నిలుపుదల చేయాలని భారీ కేడింగ్, ట్రాక్టర్లు అడ్డు పెట్టాలని పోలీస్, రెవెన్యూ, పంచాయతి, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లకుండా సంబంధిత శాఖల అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. పొంగి పోర్లే వాగులు, చెరువులు, రిజర్వాయర్లు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు ప్రబల కుండ వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణి లను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రిలో చేర్పించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖ అధికారులు వారి వారి సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు.మున్సిపల్, రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాటారం సబ్ కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు... ప్రజలకు కంట్రోల్ నెంబర్లు ఏర్పాటు చేయాలని వివరించారు. భారీ వర్షాలు వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూములకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, యంత్రాంగం సలహాలు, సూచినలు పాటించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. అనంతరం మండల వారిగా సంసిద్ధత వివరాలను అడిగి తెలుసుకున్నారు....ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అకస్మాత్తుగా వర్షం వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 25మంది ఎన్ డిఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు వచ్చిన ఎదుర్కొడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్, విద్యుత్తు, పంచాయతీరాజ్, వైద్య, మత్స్య శాఖ, అధికారులతో పాటు అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీఓలు, డివిజన్ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని నిష్కని పరామర్శించిన సింగపురం ఇమ్మానీయేల్ రాజ్



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 13,(తరంగాలు):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల ఎస్సీ కాలనీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జిడి కోర్నెల్ మనవరాలు చిన్నారి జీడి నిష్క జ్వరంతో హన్మకొండలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ హాస్పటల్ కి వెళ్లి చిన్నారి నిష్కాని పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వారి బంధువులతో మాట్లాడి తెలుసుకున్నారు.వారికి మనోధైర్యాన్ని కల్పించి, వైద్యులతో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్ , ఘన్పూర్ మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ , మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ , జాఫర్గడ్ మండల మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్ , ధర్మసాగర్ మండల కన్వీనర్ భిక్షపతి ,చిల్పూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలరాజు,.ధర్మసాగర్ మండల యూత్ మాజీ అధ్యక్షులు వికాస్ రెడ్డి , నాయకులు సామెల్ ,తాటికొండ సంపత్ , యువ నాయకులు రాజశేఖర్ , ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్సంపేటకు హరీష్ రావు రాక



**నర్సంపేట ఆగస్టు 14 తరంగాలు :** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గురువారం నర్సంపేట పట్టణంలో గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రానున్నట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నర్సంపేటకు హరీష్ రావు రాకతో నియోజకవర్గ బి.ఆర్.ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ నాగర్ కర్నూల్ జిల్లా మేనేజర్ శ్రీను



**కల్వకుర్తి, అక్టోబర్ 13 తరంగాలు ప్రతినిధి.** కల్వకుర్తి పట్టణంలోని జీవీకే ఈఎంఆర్ ఐ 108 అంబులెన్స్ ను నాగర్ కర్నూలు జిల్లా మేనేజర్ . శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన అంబులెన్స్ లోని వైద్య పరికరాలు,మందులు మరియు వాటి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు . ఈ సందర్భంగా మేనేజర్ శీను మాట్లాడుతూ. అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుంది చెప్పారు. ప్రమాదం లో ఉన్న బాధితులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని సిబ్బంది కి సూచించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలనిసూచించారు .అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీనివాస్ పైలట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ...



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13, తరంగాలు:** కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కళాకారుల సభ్యులకు కీ .శే .కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం తో డప్పులు పంపిణీ చేసిన స్థానిక మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ దంపతులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకుబ్ రెడ్డి,ఎడ్ల రవీందర్ రెడ్డి,కొండ శ్రీను,యూత్ నాయకులు శ్రీకొండ శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి సోమా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తును చిత్తు చేసే నషా ముక్తి భారత్ అభియాన్


-మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



**తొర్రూర్ ఆగస్టు 13 తరంగాలు...** నషాముక్తి భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సిడిపిఓ కమలాదేవి నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని ముఖ్యంగా ఎక్కువ శాతం విద్యార్థుల్లో ఎక్కువగా ఉంటుందని కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు దేశంలో మాదకద్రవ్య వినియోగదారుల సంఖ్య ఆరు కోట్లకు పైగా ఉందని వీళ్ళు ఎక్కువమంది 10 నుంచి 17 సంవత్సరముల వయస్సు వారే మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి దేశవ్యాప్తంగా 500 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్న ఆలోచనతో నష ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలైందని అన్నారు. మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించడానికి తెలుగు రాష్ట్రాల్లో సుమారు 100 డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని మరకత ద్రవ్యాలు తీసుకుంటే వ్యసన త్వరలో విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయని మొదట్లో ఆనందం కలుగుతుందని రాను రాను శరీరం ఈ ప్రభావం తట్టుకోలేదని మునుపటిలా సంతోషం ఆనందం కలగవని అందువల్ల మరింత ఎక్కువ మోతాదులో తీసుకోవాలని కోరిక కలుగుతుందని కొంతకాలానికి అది కూడా చాలదని రాను రాను మోతాదు పెరిగిపోయి మెదడులోని నాడీ కణాల్లో మార్పులు వస్తాయి చివరికి మాదకద్రవ్యాలు లేకపోతే ఉండలేని దీనస్థితి వస్తుందని ఈ పరిస్థితుల్లో భారతదేశాన్ని మాటక ద్రవ్య రైతు సమాజంగా తీర్చిదిద్దాలని నశముక్తి భారత అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు మత్తుకు బానిసలైన వారిని ఇలాగో కష్టపడి ఈ కేంద్రాలకు తీసుకువస్తే మూడు నెలలపాటు చికిత్సలు వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ శాతం కాలేయం మూత్రపిండాల పనితీరు మానసిక స్థితిని పరిశీలిస్తారని క్షయ కామెర్లు సోకఎమోనని పరిశీలిస్తారు ఆ తర్వాత నాలుగు రోజులు సోషల్ వర్కర్లు సైక్రియాటిస్టులు డాక్టర్లు కౌన్సిలింగ్ ఇస్తారని ఒకసారి మత్తు అలవాటు మానిపించడంతో చేతులు వనకడం కోపతాపాలు ప్రదర్శించడం ఇంతగా ప్రవర్తించడం బాధితులు చేస్తుంటారని ఈ సమయంలో యాంటీ టాక్సికేషన్ మందులు అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. కిరణ్. లావణ్య. ఉపేంద్ర. ముస్తఫా. శ్రీకాంత్ ఉపేందర్. మహేష్ తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదు.

-తహసీల్దార్ ముప్పు కృష్ణ



**నల్లబెల్లి, ఆగస్టు 13, తరంగాలు:** వరంగల్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని విద్యుత్ స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలి, ప్రమాదకర ప్రదేశాలకు వెళ్ళకూడదు, ఎవ్వరూ కూడా చెరువుల దగ్గరకు చాపల వేటకు వెళ్లరాదని శిధిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పుకృష్ణ తెలియజేశారు.వర్షాలు కురుస్తున్న సమయం లో అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ కి లేదా రెవెన్యూ సిబ్బందికి తెలియపరచలని తెలిపారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# పెంటయ్య మృతి చెందిన సంఘటన స్థల పరిశీలన

**డీఈ,ఏఈకి వినతిపత్రం ఇచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**

**నిరుపేద కుటుంబ సభ్యులను వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వారిని ఆదుకోండి**




**తొర్రూర్ ఆగస్టు 13 తరంగాలు....**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఈ నెల తొమ్మిదో తారీఖు ఆరో వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళపల్లి పెంటయ్య తండ్రి ముత్తయ్య వారి కూలి చేసుకుంటూ టెంట్ హౌస్ లో పనిచేసుకుంటూ తొమ్మిదో తారీకు ఆగస్టు 09.తారీకు ఉదయం 9:20 నిమిషాలకు టెంటు వేస్తున్న క్రమంలో 33 కెవి లైన్ పక్కన ఉండడంతో హై వోల్టేజ్ పవర్ తో బాడీ మొత్తము 97శాతం కాలిపోవడం జరిగింది. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ జిల్లా ఎంజీఎం హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ 13 తారీకు ఉదయము 3.24. నిమిషాలకు మృతి చెందడం జరిగింది, సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఏఈ మరియు డిఈ మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలన చేసి జాగ్రత్తలు తీసుకొని చర్యలు చేపట్టాలని అన్నారు అనంతరం, సంబంధిత అధికారులు డి ఈ రవి,ఏఈ చలపతిరావు, తెలియజేసి వారి కుటుంబ పరిస్థితుల గురించి తెలియజేసి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఈరోజు వారి సంబంధిత కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్, మృతుడి చిన్న కుమారుడు సూరి, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, అడ్వకేట్ ధర్మారం శ్రీధర్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదే కృష్ణ, మాజీ ఎంపిటిసి ఆశయ్య , వెంకన్న, శేఖర్,నాగరాజు, దయాకర్, పళ్ళ నాగరాజు, రామచందర్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం

**-నూతన పట్టు వస్త్రాలు బహుకరించిన సమ్మి గౌడ్**

**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13, తరంగాలు:**
కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామానికి చెందిన వివోఏ ల సంఘం మండల అధ్యక్షురాలు తీగల సునీత-శ్రీనివాస్ ల కుమార్తె మనస్విని వివాహం వరుడు ప్రశాంత్ గౌడ్ తో నర్సింహులపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి అక్షంతలు వేసిఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వీరి వెంట కేసముద్రం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న, వివోలు మేడి లక్ష్మి చాగంటి శ్రీనివాస్ తీగల శ్రీనివాస్ మనోజ్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన రాణా ప్రతాప్





**నర్సంపేట ఆగస్టు 12 తరంగాలు:**
పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బుధవారం పరామర్శించారు నర్సంపేట మండలంలోని బాంజీపేట గ్రామానికి చెందిన గ్రామ పార్టీ బూత అధ్యక్షుడు కట్ల తిరుపతిరెడ్డి తల్లి కట్ల రాజమ్మ మృతి చెందగా రాజమ్మ పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం దాసరి పల్లె గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు ముక్కాల రవికుమార్ తండ్రి సారయ్య అనారోగ్యంతో మృతి చెందగా సారయ్య మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పై కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు తడుగుల అంబేద్కర్ పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి దాసరి ప్రతాప్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బట్టు మదన్ నాయకులు గాదగోని అనిల్ ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్ తాళ్ల పెల్లి రాజు శ్రీనివాస్ రెడ్డి వీరేష్ వంగ రవీందర్ యాదవ్ వంగ ఓదెలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏలువారిగూడెం గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

**గ్రామదేవతకు మాజీ సర్పంచ్, దేవరం దేవేందర్ రెడ్డి.**



**పాలేరు ఆర్సీ,3ఆగస్టు ( తరంగాలు)**
తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాలు పండుగ అని ఏలువారిగూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్, దేవరం దేవేందర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని ఏలువారిగూడెం దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో తొలిత బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో అంతా మహిళలు, పెద్దలు, చిన్నారులు, పెద్ద ఎత్తున మేళ్ల తాళాలు మంగళ వాయిద్యాలు తో పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకున్నారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే బోనాల పండుగను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మొదలవుతుందని, మండల ప్రజలతోపాటు ఏలువారిగూడెం గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# పాలేరు ప్రవాహం పరిశీలించిన అధికారులు.



**-ప్రస్తుతానికి నిలకడగా ప్రవాహం..**
**- ప్రజలంతా అధికారులకు సహకరించాలి.**
**- చేపలవేటకోసం వరదల్లో చిక్కుకోవద్దు.**
**- ఇరిగేషన్ ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు.**



**పాలేరు ఆర్సీ,13 ఆగస్టు ( తరంగాలు) :**
పాలేరు జలాశయానికి వరద ప్రవాహం మాదిరిగా కొనసాగుతుందని, ప్రస్తుతం విపత్కర పరిస్థితులు ఏమీ లేవని నీటిపారుదలశాఖ ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఈఈ, డీఈ రత్నకుమారి, ఏఈ శేఖర్, వ్యవసాయశాఖ నుంచి ఏడీఏ, ఏవో వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మంగళంపూడి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, మోతేమండలం, నర్సింహాపురం ఏరియానుంచి వచ్చే వరద చెరువులో కలిస్తే కాస్త ప్రవాహం పెరగవచ్చుకానీ, మన జిల్లాలోని పరిసర ప్రాంతాలనుంచి వరద ప్రవాహం సన్నగిల్లిందని తెలిపారు. రానున్న 24గంటల్లో వర్షంపడితే మాత్రం ప్రవాహం పెరగొచ్చు. అధికారులంతా అప్రమత్తంగానే ఉన్నాం. రిజర్వాయర్ కు ఎంతప్రవాహం వస్తుందో...అదే మొత్తంలో బయటికి వెళుతుంది. కావున ఆందోళనేమీ అవసరంలేదు. ప్రభుత్వం సూచిస్తున్న మేరకు అందరినీ అప్రమత్తం చేస్తున్నాం. ఎక్కడ ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నాం. అయినా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. అధికారులకు సహకరించాలి. ఈ సందర్భనలో ఈఈ మంగళంపూడి ఉన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి**





**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13, తరంగాలు:**
భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అన్నారు.బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో 100 రోజుల ప్రణాళికలో బాగంగా మాదక ద్రవ్యల నిరోధక పై మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం కేసముద్రం విలేజ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లు పరశీలించారు.అండర్ బ్రిడ్జ్, అంబేద్కర్ సెంటర్,అమరవీరుల స్థూపం వద్ద ఉన్న వరద కాలువను పరిశీలించి కార్యాలయ సిబ్బంది కి సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ..భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర మైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని, ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలు తలెత్తకముందే అధికారులకు ప్రజలు సమాచారాన్ని అందజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ ఆఫిసర్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డిని కలిసిన నూతన మసీదు కమిటీ సభ్యులు





**తొర్రూరు ఆగస్టు 13 తరంగాలు...**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ని తొర్రూర్ జమా మసీద్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్ప పుచ్చంతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి గౌస్ మొహినుద్దీన్, కమిటీ సభ్యులనుశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, తొర్రూరులోని ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు మహమ్మద్ మౌలానా పాషా, యం డి షబ్బీర్ అలీ, ఎండి యాకూబ్ పాషా,ఎస్ డి చాంద్ పాషా, ఎండీ యాకుబ్, ఎండి ఎజాస్, ఎండి గని, మహమ్మద్ ఇస్లాం,గుంశావలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జామా మజీద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక చల్లదు



**తొర్రూర్ ఆగస్టు 13 తరంగాలు**
తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మజీద్ లో మాజీ అధ్యక్షులు అబ్దుల్ అలీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని బుధవారం ముస్లిం సోదరులు తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మజీద్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మజీద్ అధ్యక్షులుగా ఓట్ల ద్వారా ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుందని, కానీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ అలీమ్ పదవి కాలం ముగిసి మూడు సంవత్సరాలు అయినా కూడా కాలయాపన చేస్తూ ఎలక్షన్లు జరగకుండా ఆపుతున్నారని అన్నారు. ముస్లిం సోదరులు అందరం కలిసి ప్రజావాణిలో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నామని, ఇప్పుడు మాజీ అధ్యక్షులు తనకు తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని తొర్రూరు ముస్లిం సోదరులు ఆరోపిస్తున్నారు.ఈ ఏకగ్రీవ కమిటీ అనే వార్త ఆవాస్తవమని, స్థానికులు నమ్మవద్దని అన్నారు.ఈ సమావేశంలో ముస్లిం సోదరులు మాజీ సదర్ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మహమ్మద్ సాబీర్, సయ్యద్ అంజుమ్, అబ్దుల్ రహమాన్, యాకూబ్ పాషా, చాంద్ పాషా, సుభాని, కాజా, సమీర్, వహీద్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం





**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 13,తరంగాలు :** నూతన వధూవరులను కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు.బుధవారం అంబాల రోడ్, పిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన తిప్పని రజిత – సాంబయ్య దంపతుల ఏకైక కుమార్తె సాహితి– అనిల్ వివాహానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, రవి, నాగరాజు, సంపత్, సుధాకర్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, పింగళి రమేష్ రెడ్డి, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

– ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**నర్సింహులపేట, ఆగస్టు 13 తరంగాలు** రానున్న 48 గంటలపాటు వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు పూర్తి అప్రమత్తతతో ఉండి ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాతోత్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలు, గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలకు అవసరమైన సాయం వెంటనే అందించాలన్నారు.గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, ఈసారి మరింత వేగంగా స్పందించాలన్నారు. వర్షం, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల పక్కనే నిలబడి ఆపన్నహస్తం అందించడం మన కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు.విపత్తు నిర్వహణ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి, సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## నూతన వధూవరులకు సమ్మి గౌడ్ చిలువేరు శుభాకాంక్షలు



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 13, తరంగాలు:** హైదరాబాద్ లోని రాధిక థియేటర్ ఎదురు రోడ్డు సాకేత్ కాప్రా లోని వోర్ల కన్వెన్షన్ లో 10 టీవీ కార్యాలయ సభ్యులు పులి రమేష్ గౌడ్– స్వరూప దంపతుల కుమార్తె శ్రీహారిక వివాహము వరుడు అఖిల్ సాయి తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట అశోక్ గౌడ్, చిలువేరు సాయి గౌడ్ లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నిత్యవసర సరుకులు పంపిణీ, ఆర్థిక సాయం అందజేత



**నర్సింహులపేట ఆగస్టు 13 తరంగాలు** రామన్నగూడెం గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో దడిగల పద్మ మృతి చెందారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ్రెడ్డి విజయ ఎల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండా గాని వెంకన్న ఆధ్వర్యంలో నిత్యవసరకులు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి తోడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ సభ్యులు అలవాల శ్రీనివాస్, కొత్త నరసింహారెడ్డి, మేక శ్రీనివాస్,మేక వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న, కొత్త జన్నయ్య, దడిగల కృష్ణయ్య,రామ్మూర్తి వీరయ్య, దడిగల భిక్షం, యాకుబ్ జానీ, కుదుర్ల నాగరాజు, కుదుర్ల శీను, బండారు వెంకన్న యాకుబ్, తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు పారదర్శకంగా న్యాయం అందించాలి





–వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**నల్లబెల్లి, ఆగస్టు 13, తరంగాలు:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా ,సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును పరిశీలించడంతోపాటు సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి



వివరాలను పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి, అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించలని .ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కను నాటారు .ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, ఖానాపూర్ ఎస్.ఐ రఘుపతి తో పాటు నల్లబెల్లి ఎస్ ఐ వి. గోవర్ధన్ కానిస్టేబుల్ వేణు,వినయ్ తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గం








–విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలి

–ఎఫెక్ట్ చిల్డ్రన్స్ మరియు హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలకు ఎల్లప్పుడూ లోడీ సాంఘిక సేవా సంస్థ అండగా ఉంటుంది

–లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 13,(తరంగాలు)** విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని, పేదరికం నుంచి బయట పడాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. బుధవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 మంది ఎఫెక్ట్ చిల్డ్రన్స్ మరియు హెచ్ఐవితో జీవిస్తున్న కుటుంబాలలోని పాజిటివ్ పిల్లలు 150 మందికి న్యూట్రిషన్ తో పాటు ఎడ్యుకేషనల్ సపోర్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి హాజరై విద్యార్థులకు న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ సపోర్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోడి సాంఘిక సేవా సంస్థ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో సవాళ్లను స్వీకరించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతిగదుల్లోనే నిర్మాణమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలన్నారు. అదేవిదంగా సామాజిక మాధ్యమాలలో మంచిని గ్రహించి చెడును వదిలేయాలని ఉత్తమ పౌరులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్, కార్యకర్తలు శిరీష అనిత లు మానిటరింగ్ చేశారు.

# అర్పణపల్లి వట్టివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

–సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆకుల రాజు





**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు 13, తరంగాలు:** సిపిఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో అర్పణ పల్లి వద్దగల వట్టి వాగును సందర్శించి ఆందోళన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేసముద్రం సిపిఎం పార్టీనిర్మాణ బాధ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ అర్పణపల్లి గ్రామంలో వట్టి వాగు పై లో లెవెల్ వంతెన ఉండడం వల్ల వర్షాకాలం వరద ఉధృతి పెరిగితే కేసముద్రం ,గూడూరు రాకపోకలు, రవాణా వ్యవస్థ ఆగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,గతంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం వల్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలునిధులు కేటాయించారన్నారు. కానీ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించలేదనీ ,ఈ వర్షాకాలం ఉప్పరపల్లి,అర్పణ పల్లి గ్రామాల ప్రజలు, రైతులు వరదలతో పొలాలు ఇసుక మేటపెట్టి, నష్టపోయి ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారన్నారు.తక్షణమే అధికారులు స్పందించి టెండర్లకు ఆహ్వానించి, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని,గూడూరు – కేసముద్రం రహదారి పై ఉప్పరపల్లి మరియు అర్పణ పల్లి రైతులు, ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామని ఆకుల రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న,మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి,చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, కావేటి నరసయ్య, నీరుటి జలంధర్, తాడబోయిన శ్రీశైలం,జల్లె జయరాజ్, అల్పుగొండ సావిత్ర,సోమరపు ఎల్లయ్య,జాటోత్ వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా

## అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి




**న్యూఢిల్లీ, ఆగస్టు 13,తరంగాలు**
కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ।రె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్దార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

# ఐసీఐసీఐ బ్యాంక్ యూటర్న్

-కనీస నిల్వలపై నిర్ణయం వాపస్




**న్యూఢిల్లీ, ఆగస్టు 13,తరంగాలు**
ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు- బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు- బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## 11 మంది భక్తులు మృతి




**జయపుర, ఆగస్టు 13,తరంగాలు**
రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు- చేసుకుంది. దౌసాలో జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. బాధితులంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని అస్రౌలి వాసులు. ఖాటూ శ్యామ్, సలాసర్ బాలాజీ ఆలయాలను సందర్శించుకుని పికప్ వ్యాన్‌లో యూపీలోని స్వస్థలం ఎటావాకు తిరుగుపయనమయ్యారు. బుధవారం తెల్లవారు జామున దౌసా సమీపంలోని మనోహర్‌పూర్ హైవేపై ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు- స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 20 మంది ఉన్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలిపారు. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల గ్రామం అస్రౌలిలో ఎక్కడ చూసిన విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన 11మంది ఒకే ప్రమాదం మరణించడాన్ని వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు. బంధువుల ఆర్తనాదాలతో గ్రామం దద్దరిల్లుతోంది. బాధిత కుటు-ంబాలను ఆదుకుంటామని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

## ఐదేళ్ల తర్వాత భారత్–చైనా

# మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్..!



**న్యూఢిల్లీ, ఆగస్టు 13,తరంగాలు**
దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్–చైనా దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్ పునఃప్రారంభం కాబోతున్నాయి. భారత్–చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను సెప్టెంబర్ నెలలో పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు చైనాకు సర్వీసులను నడిపేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించినట్లు తెలిపింది.గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్–చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య డైరెక్టుగా నడిపే విమాన సర్వీసులను రద్దుచేశారు. అదేవిధంగా చైనాకు సంబంధించిన పలు యాప్‌లను భారత్ నిషేధించింది. చైనా పెట్టుబడులపై కూడా కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపలేదు. చైనా దిగుమతులపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. అయితే ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా చర్యలు కొనసాగించడంతో సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి. దాంతో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటంతో ఆర్థిక, వాణిజ్యపరంగా ఇండియా, చైనా దేశాలు అమెరికాను ఎదుర్కొనే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# పౌరసత్వం రాకుండానే సోనియాకు ఓటు

**ఓటర్ జాబితాలో పేరుపై కాంగ్రెస్ సమాధానమివ్వాలి**
**భాజపా నేత అమిత్ మాలవీయ**



న్యూఢిల్లీ, **ఆగస్టు 13,తరంగాలు**
భారత పౌరసత్వం లభించకముందే సోనియాకు ఓటర్ల జాబితాలో పేరు ఎలా వచ్చిందని బిజెపి ప్రశ్నించింది. దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు- హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. 'భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు- సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు.. మంగళవారం 'మింతా దేవి' అనే మహిళా ఓటరు ఫొటోతో ఉన్న టీ- షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ చేసిన పని వల్ల మీడియా వాళ్లు తమ ఇంటికి వచ్చి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధిస్తున్నారని మింతా దేవి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా తమ ఫొటోలను ఎలా ముద్రిస్తారని మండిపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. సాధారణ గృహిణికి సంబంధించిన వివరాలు, ఫొటోలను అనుమతి లేకుండా కాంగ్రెస్ నేతలు బయటకు ఎలా విడుదల చేశారని నిలదీశారు.

# ధర్మస్థలలోని 13వ ప్రాంతంలో సిట్ తవ్వకాలు..

-ఏమీ గుర్తించకుండానే ముగింపు



బెంగళూరు **ఆగస్టు 13,తరంగాలు**
కర్ణాటకలోని ధర్మస్థల 13వ ప్రాంతంలో తవ్వకాలను సిట్ చేపట్టింది. అయితే రెండు రోజుల పాటు జరిపిన తవ్వకాలలో ఎలాంటి మానవ అవశేషాలు బయటపడలేదు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో తవ్వకాలను బుధవారం ముగించారు. ధర్మస్థలంలోని 13వ అనుమానిత శ్మశాన వాటికలో వందలాది మృతదేహాలను ఖననం చేసినట్లు కొందరు సాక్షులు ఆరోపించారు. దీంతో ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు అక్కడ జీపీఆర్ స్కానింగ్ నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల సంఘం బృందం, సాక్షులు, ఇతర అధికారుల పర్యవేక్షణలో మంగళవారం, బుధవారం అక్కడ తవ్వకాలు జరిపారు.కాగా, నేత్రావతి–అజికూరి రహదారి వెంబడి కింది ఆనకట్ట సమీపంలో సిట్ బృందాలు తవ్వకాలు చేపట్టాయి. 32 అడుగుల లోతు, 25 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పు గల భారీ గొయ్యిని తవ్వారు. అయితే అస్థిపంజరాలు లేదా మానవ ఖననాలకు సంబంధించిన అవశేషాలు, ఆధారాలు ఏవీ లభించలేదని అధికారులు నిర్ధారించారు. దీంతో బుధవారం సాయంత్రానికి తవ్వకం పనులు ముగించారు. తవ్విన భారీ గుంతను తిరిగి మట్టితో పూడ్చివేశారు. మరోవైపు సాక్షులు ఆరోపించిన 16 ప్రదేశాలలో ఇప్పటి వరకు రెండు ప్రాంతాల్లో మాత్రమే మానవ అవశేషాలు లభించాయి. అయితే మిగిలిన ప్రాంతాల్లో కూడా అవశేషాల కోసం పరిశీలన కొనసాగుతుందని సిట్ అధికారులు వెల్లడించారు.

# హల్దీ కార్యక్రమానికి హాజరైన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం




**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 13,తరంగాలు**
హల్దీ కార్యక్రమాలకు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వరులను ఆశీర్వదించారు.వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన అన్నమనేని ఉమాదేవి – యతిరాజారావు సహోదరుడు కీ.శే. సుధాకర్ రావు – సుమతి కుమారుడు శరత్ చంద్ర హల్దీ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు.అనంతరం అయినవోలు మండలం గరిమెళ్ళపల్లి గ్రామానికి చెందిన ఈగ సుజాత– నరేందర్ కుమారుడు శ్రీకాంత్ మాధురి హల్దీ కార్యక్రమానికి ఈగ మల్లేశం హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిలివేరు కుమార స్వామి, తూళ్ల కుమార స్వామి, పెంచాల కుమార స్వామి, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, కళింగ రావు కరిమిల్ల సంపత్ రావు, భూష బోయిన సంపత్ యాదవ్, తిరుపతి,వెంకన్న,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ధనుష్ మంచి మిత్రుడు మాత్రమే

తమిళ హీరో ధనుషతో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ రిలేషన్‌షిపలో ఉన్నారంటూ వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై స్పందించారు మృణాల్. ధనుష్ తనకు కేవలం మంచి మిత్రుడు మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే, 'సన్నాఫ్ సర్దార్ 2' స్క్రీనింగ్‌కు ధనుష్, అజయ్ దేవగణ్ కోరిక మేరకు వచ్చారని తెలిపారు. కాగా, ధనుష్, మృణాల్ ఇటీవల పలు సందర్భాల్లో కలసి కనిపించడంతో ఈ ఊహాగానాలు ఊపందుకున్నాయి.



# పవన్ కల్యాణ్ బర్త్‌డే స్పెషల్..

### మరోసారి థియేటర్లలో 'జల్సా'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా (సెప్టెంబర్ 2) ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4K వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 02న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.



## నా లక్ష్యం స్టార్ అవడం కాదు..

### మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే.పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్దాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

## చిక్కుల్లో ప్రభాస్ 'ది రాజా సాబ్' చిత్రం ..

### రూ.218 కోట్ల వివాదంతో విడుదలకు బ్రేక్ పడే ప్రమాదం!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డిసెంబర్ 5, 2025న ఈ చిత్రం విడుదల కానుందని అఫీషియల్‌గా ప్రకటించారు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుండగా, ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. నిర్మాతల మధ్య జరిగిన నిధుల వివాదంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది. రాజాసాబ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్న ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. 2023లో ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండేందుకు అగ్రిమెంట్ చేసుకుంది. రూ.218 కోట్ల పెట్టుబడి పెట్టిన ఈ సంస్థ, లాభాల్లో వాటా, క్రెడిట్ లైన్ పైన అంగీకారం పొందింది.అయితే ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్ ఆరోపించిన ప్రకారం.. సినిమాను ఆలస్యం చేస్తూ వస్తున్నారని,ప్రొడక్షన్ అప్‌డేట్స్ చెప్పడం లేదని, నిధుల వినియోగం పై పూర్తి వివరాలు అందించలేదని పేర్కొంది.అంతేకాకుండా, అనేకసార్లు రిలీజ్ వాయిదా వేయడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ 218 కోట్ల పెట్టుబడిపై 18 శాతం వడ్డీతో సహా తమకు రికవరీ ఇవ్వాలంటూ, సినిమా విడుదలను ఆపేయాలంటూ కోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఐవీఎ ఎంటర్‌టైన్‌మెంట్ జారీ చేసిన నోటీసుల ప్రకారం.. టీజీ విశ్వ ప్రసాద్ (పీపుల్ మీడియా ఫ్యాక్టరీ), వివేక్ కుచిబోట్ల, డెక్కన్ డ్రీమ్స్ యానిమేషన్స్, ప్రసాద్ ఎక్స్‌ట్రీమ్ డిజిటల్, క్యూబ్ సినిమా టెక్నాలజీస్, యూఎఫ్‌వో మూవీస్ వారు ఏ పనైనా తమ అనుమతి లేకుండా చేయకూడదని సూచించింది. దీనిపై స్పందించిన పీపుల్స్ మీడియా సంస్థ రాజా సాబ్ చిత్రం నాన్ థియేట్రికల్ డీల్ ఇంకా క్లోజ్ కాలేదు. ఆ కారణం వల్లనే సినిమా వాయిదా పడింది. అయితే కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ ఐవీవైపై కోర్టుని ఆశ్రయించింది. మొత్తానికి ఈ వివాదంతో రాజాసాబ్ చిత్రం ఇప్పట్లో వచ్చేలా కనిపించడం లేదు. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తుండగా,కథానాయికలుగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు.సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనుండగా,సంగీతాన్ని తమన్ అందిస్తున్నాడు.ఇప్పటికే విడుదలైన టీజర్‌కి మంచి స్పందన వచ్చింది. ఓటీటీ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది.

## కూలీ' చిత్రానికి పిల్లలకి అనుమతి లేదు.. ఆధార్ కార్డు తప్పనిసరి



పర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతిహాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కాగా హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఈ సినిమా ఎలా ఉంటుందా అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో తెలుగులో ఉన్న పలు థియేటర్ల యాజమాన్యం థియేటర్‌కి వచ్చే ప్రేక్షకులకి పలు సూచనలు జారీ చేసింది. ఈ సినిమాకు 18 ఏండ్ల లోపు వయసు ఉన్న వారికి అనుమతిలేదని ప్రకటించింది. అలాగే వయస్సును నిరుపించే ఏదైన గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) తప్పనిసరి అని తెలిపింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**